ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-3 29, సెప్టెంబరు, 2014

ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ల నుండి అధికారికంగా అందిన నివేదిక ప్రకారం 462 మంది అమరవీరుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసే ఉత్తర్వులపై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సోమవారం సంతకం చేశారు. ఈ మొత్తాన్ని జిల్లాల వారిగా అతి త్వరలో అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం గౌరవ పూర్వకంగా అందిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్తులో వచ్చే అధికారిక నివేదికల ప్రకారం మిగతా కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడుతుందని కేసిఆర్ హామి ఇచ్చారు. కరీంనగర్‌లో 164, వరంగల్‌లో 93, మెదక్‌లో 52, నల్గొండలో 48, నిజామాబాద్‌లో 31, ఆదిలాబాద్‌లో 26, రంగారెడ్డిలో 18, మహబూబ్‌నగర్‌లో 17, హైదరాబాద్‌లో 11, ఖమ్మంలో రెండు కుటుంబాలకు సహాయం అందుతుంది.

---

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-4 29, సెప్టెంబరు, 2014

ఆసియా కప్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణం సాధించిన హైదరాబాద్ టెన్నిస్ స్టార్ సానియా మీర్జాకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే టోర్నమెంట్‌లో డబుల్స్ కాంస్యం కూడా గెలిచిన సానియా తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చారని అభినందించారు. వరుసగా రెండు అంతర్జాతీయ పోటీలలో స్వర్ణం సాధించిన సానియా ఇదే జోరును కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ ఆసియాడ్‌లో గెలిచిన రెండు పతకాలతో పాటు మొత్తం ఆసియా క్రీడలలో 8 పతకాలు సాధించిన క్రీడాకారిణిగా సానియా రికార్డు నెలకొల్పిందని ముఖ్యమంత్రి చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-5 29, సెప్టెంబరు, 2014

తెలంగాణ ఉద్యమానికి సంఘీభావంగా కవిత్వం రాసిన ప్రముఖ కవి పైడితెరేశ్ బాబు మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తి అయినప్పటికి తెలంగాణ ప్రజల గోస తెలిసిన మనిషని కేసిఆర్ గుర్తు చేశారు. కావడికుండలు అనే కవితా సంకలనాన్ని తీసుకురావడం పైడితెరేశ్‌బాబు చొరవ అని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం